# జోరుగా ఇంటింటా ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్
- ప్రచారాన్ని ప్రారంభించిన నాయకులు
- బీఆర్ఎస్‌ను స్వాగతిస్తున్న పట్టణవాసులు



సదాశివపేట : 11వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న చింతా ప్రభాకర్

సంగారెడ్డి, నవంబరు 2: ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం ప్రారంభం కావడంతో రాజకీయ పార్టీల నాయకు లు ప్రచార జోరు పెంచారు. గురువారం పట్టణంలోని 27వ వార్డు శాంతినగర్‌లో స్థానిక కౌన్సిలర్ మంజులత ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రచారానికి టీఎస్ఎంఐడీసీ చైర్మన్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర కమిటీ మాజీ అధ్యక్షు డు మామిళ్ల రాజేందర్ హాజరై పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పట్టణవాసులకు వివరిస్తూ మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. సానుకూలంగా స్పందిస్తున్న పట్టణవాసులు నాయకులకు ఘనస్వాగతం పలుకుతూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 6వ వార్డు శాంతినగర్‌లోని ప్రజలను కారు గుర్తుకే ఓటు వేయాలని స్థానిక కౌన్సిలర్ సోహైల్ అలీ అభ్యర్థించారు. 8వ వార్డు నారాయణరెడ్డి కాలనీలో స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి జరిగిందని వివరిస్తున్నారు.

14వ వార్డు ఇందిరాకాలనీ, వడ్డెర కాలనీలో స్థానిక కౌన్సిలర్ మల్లమ్మ ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. 33వ వార్డులోని మాజీ కౌన్సిలర్ మురళీధర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి చింతాప్రభాకర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారం చేసిన వారిలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దుర్గాప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింహులు, నాయకులు విజయేందర్‌రెడ్డి, వార్డు పెద్దలు విశ్వనాథం, రుక్కయ్య, ఆర్. భరత్ చక్రవర్తిగౌడ్, వీరన్న, అబ్దుల్ రెహమాన్, మోసీన్, మున్ను, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, లక్ష్మణ్, అఖిల్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

సదాశివపేట, నవంబర్ 2: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి చింతాప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కోడూరి రమేష్, నక్క ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కానుకుంట,అనంతారంలో..


గుమ్మడిదల, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరందుకుంది. గురువారం మండలంలోని గుమ్మడిదల కేంద్రంలోని కానుకుంట, అనంతారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కారుగుర్తుకు ఓటేయ్యాలని గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్దిప్రవీణావియజభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహిపాల్ రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలి

అమీన్‌పూర్, నవంబర్ 2: బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి తుమ్మల సునీతారెడ్డి మున్సిపల్ పరిధిలోని టైలర్స్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటే వేసి గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న తుమ్మల సునీతారెడ్డి



గుమ్మడిదల : అనంతారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి : ప్రచారంలో పాల్గొన్న ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ల రాజేందర్, కౌన్సిలర్ మంజులత

## బీఆర్ఎస్‌కు యాదవసంఘం ఏకగ్రీవ మద్దుతు

రామచంద్రాపురం, నవంబర్ 2 : యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో యాదవులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను గొంగడి, గొర్రెపిల్లను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు అపూర్వ స్వాగతం పలికినందుకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు. యాదవుల అభ్యున్నతికీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని చెప్పారు. పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీలకు రుణాలను అందజేస్తుందన్నారు. యాదవులకు గొర్రెలను అందజేసి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పాటును అందజేసిందన్నారు. యాదవులు ఏకగ్రీవంగా బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. గొల్లకురుమలు అందరూ బీఆర్ఎస్‌ను ఆశీర్వాదించి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, ఏఎంసీ డైరెక్టర్ ఐలేశ్, యాదవ సంఘం అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, సాయిలు, నవీన్, కృష్ణకాంత్, ముత్యం, రాజు, వినయ్‌కుమార్, గౌస్, చాంద్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు, కార్పొరేటర్ పుష్పానగేశ్

## ఎంపీపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

జిన్నారం, నవంబర్ 2: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్ అధికారులను కోరారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులతో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునస్వామిని కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల అధ్యక్షుడు గ్రామ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్

జిన్నారం, నవంబర్ 2: పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. గురువారం మండలంలోని శివానగర్, రాళ్లకత్వ, సోలక్పల్లి, గడ్డపోతారం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి తరపున జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర యువత నాయకుడు వెంకటేశంగౌడ్, ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, తనయుడు విక్రమ్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అడిగారు. ప్రజలను సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.

### శివానగర్‌లో చేరికలు

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన యువత బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని శివనగర్‌లో నిర్వహించిన ప్రచారంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర యువత నాయకుడు వెంకటేష్‌గౌడ్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

## 'గూడెం'కు మద్దతు తెలిపిన క్షత్రియులు



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మద్దతుపత్రం అందజేస్తున్న సోమవంశ క్షత్రియులు

పటాన్‌చెరు, నవంబర్ 2: ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తామని సోమవంశ క్షత్రియులు ప్రకటించారు. పటాన్‌చెరు పట్టణంలో సోమవంశ క్షత్రియులు ఆత్మీయ సమ్మేళనంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.

ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, ఎంపీటీసీ జానాబాయ్, సర్పంచ్ ప్రశాంతినరేందర్, సంఘం అధ్యక్షుడు బాలేరావు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జైత్వాలకృష్ణ, జీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేశ్, రూపేరావు, సురేందర్, సారాశేఖర్, ఉన్వాల బాలకృష్ణ, శెట్టి, వరంగల్ రవి, మహేందర్ పాల్గొన్నారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,నా క్లయింట్లు శ్రీ. చౌదరి తుల్సారామ్ & శ్రీ. చౌదరి పునారాం హేకారామ్, ఇస్నాపూర్ నివాసితులు 24-10-2023న ముత్తంగి రెవెన్యూ గ్రామములో సర్వే నెం.లు 548 & 543 యందు ప్లాట్ నెం.785గా గల 267 చ॥ గజములు లేదా తత్సమాన 223.2 చ॥మీటర్ల విస్తీర్ణంతో ముత్తంగి గ్రామము, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లాలో ఉత్తరం:ప్లాట్ నెం.784; దక్షిణం: ప్లాట్ నెం.786; తూర్పు: 30' వెడెల్పు రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.770 సరిహద్దులుగా గల ఖాళీ నివాస స్థలమును శ్రీ. మొహమ్మద్ షాదుల్ బాబా, తండ్రి మొహమ్మద్ ఇక్బాల్, పటాన్‌చెరు నివాసి నుండి దాని విలువలో 25% మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లిస్తూ ఒప్పందం కుదుర్చుకొని యున్నారు. కావున ఏదేని వ్యక్తి/వ్యక్తులకు ఏవేని అభ్యంతరములు/ క్లెయిమ్‌లు మొ॥నవి ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి అవసరమైన ధృవపత్రాలతో (15) రోజులలోగా సంప్రదించవచ్చును, లేని యెడల, నా క్లయింట్లు తగు విధంగా అమ్మకపు ప్రక్రియతో ముందుకు సాగగలరు మరియు తదుపరి ఎటువంటి అభ్యంతరములు/ క్లెయిమ్‌లు అంగీకరింపబడవు. కావున ఇట్టి బహిరంగ ప్రకటన.

సం/- కుంచాల శ్రీనివాస్, న్యాయవాది,
ఇం.నెం.2-3-471, సాయినగర్, నాగోల్,
హైదరాబాద్-500068.
ఫోన్ నెం. 9160515123, 9346641251.